# ప్రజల గుండె చప్పుడు బీఆర్ఎస్

- ప్రతి గడపకూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు
- మన సంక్షేమం, అభివృద్ధి దేశానికి ఆదర్శం
- కేసీఆర్‌ను హాట్రిక్ సీఎం చేసుకుందాం
- బీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ కార్యకర్తల విస్తృ స్థాయి సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, అక్టోబర్ 13: సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపానని, రానున్న కాలంలో మరింత అభివృద్ధికి అండగా ఉండి ఆశీర్వదించాలని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మబ్బులు చూసి కుండల నీళ్లు పారపోయొద్దని, ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి సైనికుల్లాంటి కార్యకర్తల బలం ఉందని, ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ప్రతి గడపకు బీఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు చేరాయని, వారందరినీ కలిసి మరింత మంచి కోసం బీఆర్ఎస్‌కు మద్దతు కోరాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు, పార్టీకి మధ్య వారధులగా పనిచేయాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ సహకారంతో తుక్కుగూడ మరో హైటెక్ సిటీగా మారుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వాన్ని విస్మరిస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తన నియోజకవర్గ ప్రజల తన కుటుంబ సభ్యులుగా భావించి అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నాని, గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ముందుకు సాగినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, గ్రంథాలయ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT:AT : L.B.NAGAR**
**O.S.NO. 673 of 2023**

Between:
Katragadda Ramchander and others ...Plaintiffs
And
The Tahsildar/MRO, Saroornagar Mandal, R.R.District and others ...Defendants
To
All Concerned

Please take notice that, the above suit filed by the Plaintiffs to declare the Plaintiffs are the Legal Heir of Late Kattragadda Gopal Rao in respect of his Plot No.29 in Sy.No.9/1/I, admeasuring 216 Sq Yards, situated at Vijayapuri Colony, Saroornagar Village & Mandal, R.R. District, Plot No.149 in Sy.No.97 admeasuring 200 Sq. Yards situated at Mansanpally Village & Gram panchayat, Maheshwaram Mandal, R.R District, Plot No.150 in Sy.No.97 admeasuring 200 Sq. Yards situated at Mansanpally Village & Gram panchayat, Maheshwaram Mandal, R.R District, Plot No.25 & 26, admeasuring 418 Sq Yards in Sy.No's.36, 37, 38 & 42, situated at Sirigiripuram Revenue Village, Maheshwaram Mandal, R.R.District, Plot No.51 & 52 in Sy.No's. 36, 37, 38 & 42 total admeasuring 439 Sq. Yards, situated at Sirigiripuram Revenue Village, Maheshwaram Mandal, R.R.District, Plot No.S-35, admeasuring 500 Sq. Yards or 418 Sq. Mtrs., informing part of Sy.No.187, situated at Chilkoor Village, Moinabad Revenue Mandal, R.R.District, Plot No.275, admeasuring 266 Sq. Yards or equivalent to 222 Sq. Mtrs., in Sy.No.156/A & B, situated at Athvelli Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, Plot No.253, admeasuring 266 Sq. Yards or equivalent to 222.3 Sq. Mtrs., in Sy.No.156/A & B, situated at Athvelli Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, and the suit was filed against the Tahsildar, Saroornagar Mandal, R.R.District and others. Whereas the above suit was posted to 10/11/2023 for appearance of the persons who are concerned to the above persons or Late Katragadda Gopal Rao or above mentioned properties and those are directed to appear by person or through his/her/their advocate/s On.10/11/2023 at 10.30 A.M, before the Hon'ble PRINCIPAL JUNIOR CIVIL JUDGE, R.R.District at L.B.Nagar, otherwise the matter will be decide on merits.

Sd/- **Smt. K.NAVA DURGA,**
Advocate & Associates,
O/o: Plot No.7 N/P, 11-11-189,
Road No.2, Sowbagyapuram Colony,
Kothapet, Hyderabad.

## ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు

- నియమావళిపై నిఘా
- పకడ్బందీగా ఏర్పాట్లు
- నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్

కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో మాట్లాడుతున్న సూరజ్ కుమార్

కందుకూరు, అక్టోబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నియోజకవర్గం ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.5వేల, ఇతరులకు రూ.10వేలు నామినేషన్ ఫీజు ఉంటుందని చెప్పారు. గురువారం కందుకూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్త ఓటర్ల నమోదుకు ఈనెల 30 వరకు అవకాశం ఉందని చెప్పారు. నియోజకవర్గంలో 511 పోలింగ్ కేంద్రాలకు 36మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీలు, రెండు కార్పొరేషన్లు ఉన్నాయని.. 5,17,376మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. పోలింగ్ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏఓ తాసీల్దార్ ఆర్‌పీ జ్యోతి, ఎన్నికల నాయబ్ తాసీల్దార్ శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

ఆర్కేపురం, అక్టోబర్ 13 : గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సరూర్‌నగర్ ప్రొహిబీషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. డీసీ రంగారెడ్డి డేవిడ్ రవికాంత్ ఆదేశాల మేరకు సరూర్‌నగర్ డిస్ట్రిక్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి టి.రవీందర్‌రావు సూచనల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.హనుమంతరావు నేతృత్వంలో సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మల్లాపూర్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి గోవాకు సంబంధించిన (131) రాయల్ స్టాగ్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టుబడ్డ వ్యక్తి దినేశ్ గొడిక్యను విచారించగా తాను రాయల్ స్టాగ్ బాటిళ్లను గోవాలో తక్కువ ధరకు కొని తెచ్చి మల్లాపూర్ ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్ముతానని నిందితుడు తెలిపారు. స్వాధీనం చేసుకొన్న మొత్తం సొత్తు విలువ రూ.1,20,000 ఉంటుందని శ్రీనివాస్‌రావు తెలిపారు. ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు ముజహీద్ సుతరి, ఇబ్రహీం పాషా, కె.సమజ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు దసరా లక్కీ డ్రా

- మహేశ్వరం డిపో మేనేజర్ ఎంఎం రెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 13: ఆర్టీసీ ప్రయాణికులకు దసరా పండుగ సందర్భంగా లక్కీ డ్రాను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని మహేశ్వరం డిపో మేనేజర్ ఎంఎ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20 నుంచి 23 వరకు.. 28 నుంచి 30 వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా తుక్కుగూడలో 10 మంది పురుషులకు, 5 గురు మహిళలకు ఒక్కొక్కరికి రూ.9,990 విలువ చేసే నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు. తుక్కుగూడ బస్‌స్టాండ్‌లో మహిళా ప్రయాణికులకు, పురుషులకు వేర్వేరుగా డ్రా బాక్స్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వివాహిత అదృశ్యం..

రింకి కుమారి (ఫైల్)

పహాడీషరీఫ్, అక్టోబర్ 13: మహిళ అదృశ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన రింకి కుమారి(24) కుటుంబంతో కలిసి శ్రీరామకాలనీలో నివాసముంటున్నారు. ఈనెల 9న సాయంత్రం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్రలేఅవుట్ వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యవర్గం

ఆర్కేపురం, అక్టోబర్ 13 : చిత్రలేఅవుట్ వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిత్రలేఅవుట్ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా గవర్నర్ టి.చక్రపాణి అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. క్లబ్ అధ్యక్షుడిగా రాములు, ప్రధాన కార్యదర్శిగా పి.ఇంద్రాసేనారెడ్డి, కోశాధికారిగా మిట్టపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎం.అంజిరెడ్డి, ఎస్.రామచంద్రరావు, రాఘవరెడ్డి, జాలి వాకర్‌గా సీఆర్ఎం రావు, డైరెక్టర్‌గా కె.జనార్దన్‌రెడ్డి, ఎం.నర్సింగరావు, టి.నారాయణరెడ్డి, డా.కిరణ్ కుమార్, సలహాదారులుగా ఆర్‌సీ నర్సింహారెడ్డి, గోలి అమరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలి

కందుకూరు, గూడూరు గ్రామంలో మాట్లాడుతున్న సురేందర్‌రెడ్డి

కందుకూరు, అక్టోబర్ 13 : ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎన్నికల్లో మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం గూడూరు, కొత్తూరు గ్రామాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని.. గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కోట్లాది రూపాయలతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభివృద్ధి చేసిందని, మరింత అభివృద్ధి చెందాలంటే గెలిపించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మంత్రి విజయం కోసం 45రోజులు పని చేస్తే 5సంవత్సరాలు మన కోసం పని చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, ఐనవోలు మహేందర్‌రెడ్డి, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, బాబయ్య, డైరెక్టర్లు నర్సింహ, పొట్టి ఆనంద్, పారిజాతం, గ్రామ శాఖ అధ్యక్షుడు పాండు, అలీ, హనుమంత్ యాదవ్, సర్పంచ్ శ్రీలత, ఎంపీటీసీ కాకి రాములు, సదానంద్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.